బాలసాహితి వృష్టి

# శ్రీ దాసరి సుబ్రహ్మణ్యం



ఆగమనం: అక్టోబర్ 25, 1922

మహాప్రస్థానం: జనవరి 27, 2010

## నివాళి:

వసుంధర, ఆచార్య రామవరపు గణేశ్వరరావు

# సుబ్రహ్మణ్యసృష్టి

**వసుంధర**

ప్రకృతిలో అత్యంత ఆహ్లాదకరమైనది ఆకాశంలో చందమామ. అందుకే కావాలని పిల్లలు మారాం చేస్తారు. కావాలని పెద్దలకూ ఉంటుంది– కానీ అసాధ్యమని గ్రహించి మదిలోని మాటని పైకి అనరు. బాలరాముడు చందమామ కావాలంటే– అద్దంలో చూపించి భ్రమపెట్టింది త్రేతాయుగంలో కౌసల్య. కలియుగంలో 1947 జూలైలో– నాగిరెడ్డి, చక్రపాణి అనే ఇద్దరు కారణజన్ములు– అన్ని వయసులవారికీ చేతిలో 'చందమామ'ని ఉంచారు. అది భ్రమ కాదు. సూర్యతేజం వంటి జ్ఞానకిరణాల్ని– సుధాచంద్రికలుగా పరివర్తించి ప్రసరించి ఆహ్లాదాన్ని కలిగించే 'చందమామ' పిల్లల పత్రిక తెలుగునాట వెలసి, భరతఖండాన్ని ఆవరించి, ఖండాంతరంగా విస్తరించింది. చందమామ అనగానే అనిపించేవి–

నాగిరెడ్డిది వయసు
చక్రపాణిది మనసు
'కుటుంబా'నిది సొగసు
ఓ చందమామా!
శంకర్ రేఖా సదనం
చిత్ర జగతి స్వధనం
వపా మూర్తులు వదనం
ఓ చందమామా!
బాలసాహితి లాస్యం
భాషకొక్కటై అశ్వం
చోదకశ్రేష్టి విశ్వం
ఓ చందమామా!

ఇది జగమెరిగిన నిజం. 1978 సంవత్సరాంతానికి చందమామలో మా కథల సంఖ్య యాభైకి చెరుకున్నా అప్పటికి మేమెరిగిన నిజమూ అదే!

1979 మార్చి నెలలో– ఒక ప్రముఖ జర్మన్‌సంస్థ నిర్వహించిన 'అంతర్జాతీయ విజ్ఞాన

సదస్సు'లో పాల్గొనడానికి మద్రాసు నగరానికి (ఇప్పటి చెన్నై) వెళ్లినప్పుడు– నేను పెట్టుకున్న ఇతర పనుల్లో చందమామ కార్యాలయ సందర్శనం ముఖ్యమైనది.

ఆ రోజు మార్చి 23. చందమామ కార్యాలయ ముఖద్వారంవద్ద కాపలావ్యక్తితో మాట్లాడుతూంటే– ఓ బక్క పలచని పెద్దమనిషి లోపలికెడుతూ నన్ను చూసి ఆగి విషయమేమిటని అడిగారు. 'వసుంధర'లో రాజగోపాలరావుని నేనని తెలియగానే ఆయన ముఖంలో 'చందమామ' వెలుగు. తన పేరు దాసరి సుబ్రహ్మణ్యం అంటే ఓహో అన్నాను. ఆయన ఆప్యాయంగా చేయి పట్టుకుని, ఆత్మీయంగా మాట్లాడుతూ, దారి పొడుగునా మా రచనా కౌశలాన్ని పొగుడుతూ– లోపలికి తీసుకెళ్లి మాన్యులు కొడవటిగంటి కుటుంబరావుకి పరిచయం చేసారు. మేము అభిమానించే, ఆరాధించే అసామాన్య రచయిత నా ఎదుటనే ఉన్నారని తెలియగానే కాసేపీ లోకాన్ని విస్మరించాను. కుటుంబరావు నావంక అభిమానంగా చూసి, "మీరు చాలా చిన్నవారే! మీ కథల స్థాయి, పరిణతినిబట్టి చాలా పెద్దవారనుకున్నాను" అంటూ మా సాంఘిక కథ 'అర్జునుడూ–అనసూయమ్మా' ని ప్రస్తావించి కాస్త ఎక్కువగానే పొగిడారు. అప్పుడు నా ముప్ఫై ఐదేళ్ల వయసుకి కలిగిన ఆనందాశ్చర్యపరవశాల్ని తట్టుకునేందుకు– మా కథల స్థాయి, పరిణతి ఉపయోగిస్తే, 'సామాన్యులు తమ గొప్పతనాన్ని పొగుడుకునేంత సులభంగా, మాన్యులు ఇతరుల్ని ప్రశంసిస్తారు' అని స్ఫురించింది. నేనాయనకి ధన్యవాదాలు చెప్పి, "బాలసాహిత్యంలో 'తోకచుక్క'వంటి వజ్రతుల్యమైన రచనని అందించిన చందమామలో ఓ గులకరాయిని కావడం నా అదృష్టం" అన్నాను. ఆ వెంటనే పేలింది పక్కలో బాంబు.

"మిమ్మల్నిక్కడికి తీసుకొచ్చినవారెవరో తెలుసా? తోకచుక్క సీరియల్ వ్రాసిన దాసరి సుబ్రహ్మణ్యంగారు" అన్నారు కుటుంబరావు.

దిమ్మెరపోయాను. మాటవరసకైనా దారిలో తన గురించి చెప్పుకుందుకు ప్రయత్నించని ఆ అపర గుణాఢ్యుణ్ణి అబ్బురంగా చూస్తూండిపోయాను. అప్పుడు నా మానసమందు–

వినయశీలి దా.సు

బాలసాహితి బాసు

పాఠకుల సెబాసు

ఓ చందమామా

అని తళుక్కుమంది. అలా మార్చి 23 (1979) నా జీవితంలో మరపురాని రోజై నిలిచింది.

చందమామ ఒక విచిత్ర సంస్థ. అక్కడ వ్యక్తిత్వాలకున్న ప్రాధాన్యం వ్యక్తులకి లేదు. ప్రతిభకున్న ప్రాధాన్యం పేరుకి లేదు. చందమామలో అలరించే భాష 'చక్రపాణి'దని కుటుంబరావు అంటారు. చందమామ కథల సొగసు కుటుంబరావుదని సుబ్రహ్మణ్యం అంటారు. చందమామ సీరియల్స్ 'సుబ్రహ్మణ్యసృష్టి' అని కుటుంబరావంటారు. వీరి సమన్వయం ఎంత గొప్పదంటే– 1980 (ఆగస్టు 17)లో కుటుంబరావు కన్ను మూసేక– సుబ్రహ్మణ్యం ఆయన భారాన్ని పూర్తిగా తనమీద వేసుకున్నా– చందమామ భాషలో మార్పు తెలియలేదు. చిత్రకారులకీ, ప్రధాన సంపాదకులకీ, సంపాదకవర్గానికీ, కథకులకీ ఉన్న ఈ అపూర్వ సమన్వయమే చందమామ గొప్పతనానికి ముఖ్య కారణమనవచ్చు.

శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంతో 1979లో ప్రారంభమైన మా పరిచయం స్నేహంగా మారడానికి ఎంతోకాలం పట్టలేదు. మేము తరచుగా మద్రాసు వెళ్లకపోయినా, వెళ్లినప్పుడల్లా ఆయన్ను కలవడం రివాజయింది. మిగతా సమయాల్లో దేశ కాల పరిస్థితులని సమీక్షిస్తూ, విశ్లేషిస్తూ, విమర్శిస్తూ ఉత్తరాలు వ్రాసేవారాయన. ప్రపంచరీతులపట్ల ఆయనకున్న అవగాహన ఎంత గొప్పదో ఆ ఉత్తరాలు తెలియజేసేవి. రెండవ ప్రపంచయుద్ధంతో ప్రారంభించి నేటిదాకా వ్యవస్థలోని పరిణామాలు తెలుసుకోవడంలో మాకాయన ఉత్తరాలెంతో సహకరించేవి.

శ్రీ దాసరి క్రమశిక్షణ ఆదర్శప్రాయం. కథ అందిన వెంటనే రచయితలకి కార్డు వ్రాసి అందినట్లు తెలియబర్చడం, అలాగే నిర్ణయం కూడా వెంటవెంటనే తెలియబర్చడం ఆయన అలవాటు. ప్రచురణకి తీసుకోని రచనని తిరుగు స్టాంపులు జతపర్చనివారికి కూడా తిప్పిపంపడం, కాంప్లిమెంటరీ కాపీ, పారితోషికం వగైరాల విషయంలో తనవికాని బాధ్యతలు కూడా స్వీకరించడం ఆయన ప్రవృత్తి. ఈ కారణంవల్ల ఎందరో రచయితలు తమ కథల్ని ముందుగా చందమామకే పంపేవారు. తనకి నచ్చిన రచన ప్రచురణకై యాజమాన్యంతో తీవ్రంగా తలపడ్డానికి వెనుకాడని ఆయన– యాజమాన్యం తగిన సాహిత్యేతర కారణాలు చెప్పినప్పుడు– అవగాహనతోనూ వర్తించేవారు. రచన బాగుందనీ, ఇతర కారణాలవల్ల ప్రచురణార్హం కాలేదనీ– ప్రత్యేకంగా ఉత్తరాలు వ్రాసి రచయితలు నిరుత్సాహానికి గురి కాకుండా చూసేవారు.

తానెక్కువ చదువుకోలేదనే శ్రీ దాసరి– ఆంగ్లసాహిత్యాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసారు.

1950లలో దాసు పేరిట ఆయన వ్రాసిన క్రైమ్ నవలలు బహుళ ప్రజాదరణ పొందాయి. 1967లో ప్రచురితమైన ఆయన కథల సంపుటి 'ఇంద్రాణి' మావద్ద ఉంది. అందులో ఓ కథని మేము 'రచన'లో 3-4 సంవత్సరాల క్రితం సాహితీపథ్యంగా పరిచయం చేసి ఉన్నాం.

మానవత్వానికి ప్రాధాన్యమిచ్చే శ్రీ దాసరి మార్క్సిజాన్నీ, నాస్తికవాదాన్నీ బలపర్చడం విశేషం. తన అన్న శ్రీ వేంకటేశ్వర్లు 'ఈశ్వర ప్రభు' పేరిట వెలువర్చిన 'మతగ్రంథాల మాయాబజార్', 'బుద్ధుడు చారిత్రకవ్యక్తి కాదు' అన్న పుస్తకాలనాయన మాకు కానుకగా ఇచ్చారు. నాస్తికతలో తీవ్రవాదమనిపింపజేసే ఆసక్తికరమైన అ పుస్తకాలని నార్ల వెంకటేశ్వరరావు, ఆవుల సాంబశివరావు వంటి ప్రముఖులు ప్రశంసించడం గమనార్హం.

అన్నగారి ప్రభావం, కుటుంబరావు సాహచర్యం- శ్రీ దాసరి వ్యక్తిత్వంపై కొంత ప్రభావం చూపినట్లే తోస్తుంది. 'చందమామ' మతాల్ని నిరసించకపోయినా, ఇజాలకి తావివ్వకపోయినా- బాలసాహిత్యానికి అత్యావశ్యకమైన హేతువాదానికి ప్రాధాన్యమివ్వడంలో- కుటుంబరావు, సుబ్రహ్మణ్యంల జంట పాత్ర చెప్పుకోతగ్గది. అమెరికానీ, ఆస్తికతనీ గర్హించడమే హేతువాదమనే తత్వాన్ని నిరసించే మాకూ, ఆయనకీ మధ్య కొంత కాలం ఉత్తరాల్లో చర్చ జరిగినప్పుడు- ఆయన నమ్మకంకంటే తర్కానికే ప్రాధాన్యమివ్వడం మరచిపోలేం.

శ్రీ దాసరి ఇరవైతొమ్మిదవ ఏట చందమామలో ప్రవేశించారు. శుక్లపక్ష చంద్రునిలా వర్ధిల్లే ఆయన ప్రతిభని స్వంతం చేసుకోవాలని ఇతర పత్రికలు ప్రయత్నించినా- అంకితభావంతో చందమామకే కట్టుబడిపోయారు. మధ్యలో బొమ్మరిల్లు, ప్రమోద వంటి పిల్లల పత్రికలకి కొన్ని శీర్షికలు నిర్వహించినా- ఆ పత్రికలకి తాత్కాలికంగా మార్గనిర్దేశన చేయాలన్నదే ఆయన ఉద్దేశ్యం. అంకితభావం విషయంలో ఆయన చందమామ సంస్థాపకుల్ని కూడా మించిపోయారని కొందరు చెప్పుకుంటారు. ఆయనలో చందమామకి సర్క్యులేషన్ తగ్గితే కలవరం. తాత్కాలింగా పత్రిక ఆగిపోతే కలవరం. చందమామ విజయాలని తన విజయాలుగా భావించి గర్వపడే ఆయన ఆర్ధిక ప్రతిఫలం విషయంలో అల్పసంతోషి. ఎక్కువ సంవత్సరాలు చందమామకి సంపాదకుడిగా వ్యవహరించిన శ్రీ విశ్వం- ఆయన్ని గురువులా గౌరవించి, స్నేహితుడిలా ఆదరించేవారు. ఆయన ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తే కన్నబిడ్డలా మందలించడమూ కద్దు.

శ్రీ దాసరి జీవితంలో ఒడిదుడుకులు చెప్పుకోతగ్గవే అనిపిస్తుంది. ఆయన పుట్టిన ఊరు

పెద గాజులూరు (తెనాలి దగ్గర, చుండూరు రైల్వే స్టేషన్). ఆయనకి తన వయసు సరిగ్గా తెలియదు. తన అక్కగారి వయసుననుసరించి లెక్కకట్టి తను పుట్టింది 1922లో అని ఆయన అంచనా. 1929లో పెద్దలు అక్కడున్న కొద్ది పొలాన్నీ అమ్మి రేపల్లె సమీపంలోని కైతేపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడా పొలాలు పండక 1932 ప్రాంతాల రేపల్లె చేరారు. ఆయనకు వివాహమై ఓ కూతురు పుట్టేక- ఏ కారణం వల్లనో మద్రాసులో ఒంటరి జీవితాన్ని గడిపారు. ఐతే అవసరపడినప్పుడల్లా తన ఒక్కగానొక్క కూతురికి ఆర్థిక నైతిక సాయమందించడం ఆయన ప్రేమానురాగాలకి నిదర్శనం. ఇప్పుడు తన రెండేళ్ల మునిమనుమరాల్ని తల్చుకుని ముత్తాతనయ్యానని మురిసిపోయే ఆయనకి చందమామకి దూరమౌతాననే తప్ప వయసు మీదపడుతోందన్న భయమెప్పుడూ లేదు. ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా- 2005-6 వరకూ కూడా ఆయన చందమామకి తన సేవలందిస్తూనే ఉన్నారు. శ్రేయోభిలాషులందరూ కలిసి ఆయనకు నచ్చజెప్పి బలవంతాన విజయవాడ తరలించారు. అలా కృష్ణపక్షచంద్రుడైన ఆయన తన చివరి రోజుల్ని అన్న కూతురి వద్ద గడిపారు.

కాశీమజిలీ కథల్లోని అద్భుత మంత్రతంత్రాలకి హేతువాదాన్ని జతపర్చడంలో శిక్షణనిచ్చే- శ్రీ దాసరి చందమామ సీరియల్స్: తోకచుక్క (1954); మకరదేవత; ముగ్గురు మాంత్రికులు; కంచుకోట; జ్వాలాద్వీపం; రాకాసిలోయ; పాతాళదుర్గం; శిధిలాలయం; రాతిరథం; యక్షపర్వతం; మాయా సరోవరం; భల్లూక మాంత్రికుడు (1978).

వీటిని మేమే కాదు- అప్పటి, ఇప్పటి చందమామ పాఠకులెవ్వరూ మరువలేరు. కథలపట్ల ఆయన అంకితభావం, సంపాదకవర్గంలో సభ్యుడిగా ఆయన పాటించే క్రమశిక్షణ అందరికీ ఆదర్శం. ఆయన స్నేహం అనుభవైకవేద్యం, అభిమానం నిష్కల్మషం, పరిచయం మా అదృష్టం.

శ్రీ దాసరి జీవితానుభవాలు, మహోన్నత వ్యక్తిత్వం- పాఠకుల్ని చేరాలన్న ఆశయంతో- 1990ల నుంచీ- తన జీవితంలో ముఖ్యఘట్టాల్ని కాగితంమీద పెట్టవలసిందిగా పలుమార్లు ఆయనకు విన్నవించుకున్నాం. కొంత కెటరాక్టు బాధ. కొంత పని ఒత్తిడి. కొంత వృద్ధాప్యం. అన్నింటికీ మించి మొహమాటం. ఇవన్నీ చెప్పలేక- 'బద్ధకం' అంటూండేవారు. నేరుగా చెన్నై వెళ్లి ఆయనతో ముఖాముఖీగా కూర్చుంటే- ఆ వివరాలు లభ్యమయ్యేవేమో- ఎందుకో మాకు అలా చేయొచ్చునని స్ఫురించలేదు. ఆయన విజయవాడ వచ్చేక ఫోన్లో పలకరిస్తే- మాటలో మునుపటి సౌలభ్యమున్నదనిపించలేదు. కానీ ఆయన ఉత్తరాలు ఎప్పటిలా ముత్యాలకోవలై,

ఆయన అవగాహనంత స్పష్టంగా ఉండడంతో- ఆయన కూడా మాకులా వ్రాతల మనిషేతప్ప మాటల మనిషి కారని సరిపెట్టుకున్నామే తప్ప అవతార సమాప్తికి దగ్గర్లో ఉన్నారని తోచలేదు.

ఇంటర్నెట్లో అక్షరజాలం ప్రారంభించేక- మా బ్లాగు సందర్శకులకు వారి గురించి పరిచయం చేయడం అత్యావశ్యకమనిపించింది. ఆ సమయంలో ఆచార్య రామవరపు సత్యగణేశ్వరరావు- 'సాహిత్యప్రస్థానం'లో (సెప్టెంబరు 2008) 'కథల మాంత్రికుడు దాసరి సుబ్రహ్మణ్యం' శీర్షికగా శ్రీ దాసరిపై వ్రాసిన వ్యాసం మాకు లభించింది. ఆ రచనని అక్షరజాలంలో పొందుపర్చడానికి శ్రీ గణేశ్వరరావు అనుమతి లభించాక- మేమెరిగిన మేరకు వారి గురించిన వివరాలు ఆ వ్యాసానికి జతపర్చాలనుకున్నాం. అందుకోసం మేము స్మృతి చేసుకున్న విశేషాల్ని- కొరియర్లో శ్రీ దాసరికి పంపితే- వారు వెనువెంటనే- మార్పులు, కూర్పులు, చేర్పులు స్వదస్తూరీతో సూచించి- సవరణకు సహకరించారు. బ్లాగులో మేమందించిన ఆయన పరిచయం- ఒక ఉడత నిట్టూర్పు సాటిదే కావచ్చు. కానీ అది 'చందమామ దాసరి'ని- మబ్బుల చాటునుంచి వెలికితెచ్చి అంతర్జాలంలో ప్రదర్శించడానికి- మా వంతు ప్రయత్నమనడానికి గర్వపడతాం.

చందమామలో ఆయనకు సహాయకుడిగా చేరి, ఆయన సాహచర్యమే శిక్షణగా భావించిన అనుచరుడై, అనుయాయుడై- అచిరకాలంలోనే గురువును మించిన శిష్యుడిగా ఆయనచేతనే అభినందించబడి- ఆయన తర్వాత ఆయన స్థానం స్వీకరించిన వారి పేరు 'బాలసుబ్రహ్మణ్యం'. అది కాకతాళీయం కాదనీ, చందమామలో శ్రీ దాసరి సుబ్రహ్మణ్యం సంప్రదాయం కొనసాగింపుకి సూచన అనీ మేము చాలాసార్లు అనుకున్నాం. ఈ మా ఆశమీద నీళ్లు జల్లుతూ- 2008 చివర్లో చందమామ 'విశ్వా'నికి దూరమైంది. 2009 చివర్లో శ్రీ బాలసుబ్రహ్మణ్యం కూడా చందమామనుంచి తప్పుకున్నారని తెలిసింది. 2010 జనవరి 27న శ్రీ దాసరి సుబ్రహ్మణ్యం అమావాస్య చంద్రుడయ్యారు. చందమామకు గ్రహణం పట్టిందా అని మనసు వ్యాకులం చెందుతున్నా- ఏ గ్రహానికైనా గ్రహణం తాత్కాలికమే కదా అని కొంత ఊరట.

శ్రీ దాసరి జీవితం చందమామకే అంకితమని ఆయననెరిగిన వారందరికీ తెలుసు. తన శరీరం చందమామను సేవించే స్థితిలో లేదని తెలియగానే- ఆయనలో కలవరం. ఆలోచించి ఆలోచించి- పునర్జన్మనెత్తడమో, దివ్యశక్తులు సంపాదించడమో తప్ప- వేరు మార్గం లేదని గ్రహించారు. ఆయన తన భౌతికదేహాన్ని చాలించడానికి అదే కారణమని మా అభిప్రాయం.

పాత సీరియల్స్ ప్రచురించి నెలనెలా చందమామ శ్రీ దాసరిని సంస్మరిస్తూనే ఉంది. కానీ ఇప్పుడు చందమామ మనుగడకే ముప్పు వాటిల్లేలా ఉంది. అభిమానులందరూ ఒక్కటై– చందమామకీ, తద్వారా బాలసాహితికీ పూర్వ వైభవాన్ని సంతరించుకునేలా కృషి చేయడానికి శ్రీ దాసరి ఆత్మశక్తి ప్రభావం కూడా సహకరిస్తుందని మా నమ్మకం. రచన తలపెట్టిన ఈ సంస్మరణ– శ్రీ దాసరికి నివాళి మాత్రమే కాదు, బాలసాహిత్యం దిశగా కదుతున్న మొదటి మెట్టు. ఆ దిశలో ఎక్కవలసిన మెట్లు ఇంకా చాలా ఉన్నాయి కాబట్టి ఆ మెట్ల నిర్మాణానికి అంతం కాదిది ఆరంభం!

బాలసాహితి వృష్టి<br>
చందమామకు పుష్టి<br>
సుబ్రహ్మణ్య సృష్టి<br>
ఓ చందమామా!

() () () () ()

ఆచార్య రామవరపు గణేశ్వరరావు మాటల్లో:

# కథల మాంత్రికుడు 'దాసరి సుబ్రహ్మణ్యం'

*(సాహిత్య ప్రస్థానం, సెప్టెంబరు 2008నుంచి పునర్ముద్రితం)*

"వ్యాఘ్రదత్తుడు మృత రుల సమాధిని తవ్వసాగాడు. షవృక్షంనుంచి మూలుగులు నిపించసాగాయి. పడగ ప్పిన పాములవలె ఉన్న ఆ చెట్టు ఆకులు బుసలు కొట్టడం ప్రారంభించాయి. ఏకాక్షి మాంత్రికుడు, తన చేతనున్న కత్తిని పైకెత్తి ఏదో మంత్రం పఠించనున్నంతలో, వ్యాఘ్రదత్తుడినుంచి జాలిగొలిపే ఆర్తనాదం నిపించింది. ఏకాక్షి వెనక్కు తిరిగి చూసాడు. చతుర్నేత్రుడి వేగు నరవానరం వ్యాఘ్రదత్తుణ్ణి బంధించి గిరిగిర తిప్పుతున్నది. నల్లగూబ 'ఏకాక్షి..ఏకాక్షి' అని అరుస్తూంది. తను శక్తికేయుడి త్రిశూలాన్ని వెతికి పట్టుకోకముందే తన శత్రువులు అక్కడికి రావచ్చని భయం కలిగింది. ఏకాక్షి కాలభుజంగాన్ని పిలిచి నరవానరం ఎదకి ఉసికొలిపాడు. పైన కపాలం, నల్లగూబ భయంకరంగా పోరాడసాగినై"-

కుతూహలం రేకెత్తిస్తోంది కదూ! ఇది చదవటానికి మొదలుపెట్టిన పాఠకుడు చివరి పేజీ అయిపోయేవరకూ వదలడు. ఒళ్ళు జలదరింపజేసే ఈ సన్నివేశం 'తోకచుక్క' అనే సీరియల్ లోనిది.

'చందమామ' తెలియనివారు, అందులో రంగుల బొమ్మల సీరియల్ చదవనివారు ఉండరు. అయితే వాటిని రాసింది దాసరి సుబ్రహ్మణ్యం అన్న షయం అందరికీ తెలియకపోవచ్చు. నిండు 54 సంవత్సరాలు (19522006) 'చందమామ' సంపాదకవర్గ సభ్యుడిగా ఉండి, తర్వాత అనారోగ్య కారణంగా పద రమణ చేసి, ప్రస్తుతం జయవాడలో స్థిరపడ్డారాయన.

దాసరి సుబ్రహ్మణ్యం తెనాలి స పంలోని పెదగాజులూరులో జన్మించారు. స్వయంకృషితో మంచి రచయిత అయ్యారు. ఆణిముత్యాలలాంటి కథలు రాశారు. 'ఇంద్రాణి', 'పగటి కలలు' అనే పేర్లతో రి కథాసంకలనాలు వచ్చాయి. రి ఇంకొన్ని రచనలు ఇతర కథాసంకలనాలలో చోటు చేసుకున్నాయి. మారుపేర్లతో ఎన్నో డిటెక్టివ్, స్టరీ కథలు, నవలలు రాశారు.

బాలల భావనాశక్తిని పెంచటంకోసం, వారికి ఉల్లాసాన్ని కలిగించటంకోసం రాశారు. అందులో కొన్ని: 'తోకచుక్క', 'మకరదేవత', 'ముగ్గురు మాంత్రికులు', 'కంచుకోట', 'జ్వాలాద్వీపం', 'రాకాసిలోయ', 'పాతాళదుర్గం', 'శిథిలాలయం', 'యక్షపర్వతం', 'రాతిరథం', 'భల్లూక

మాంత్రికుడు', 'మాయా సరోవరం'. టిలో రాక్షసులూ, భూతాలూ, యక్షులూ, నాగకన్యలూ, రెక్కల మనుషులూ, మొసలి మనుషులూ, మరుగుజ్జు దేశస్థులూ, వృశ్చిక జాతివాళ్ళూ, ఉష్ట్రయోధులూ, నరభక్షకులూ, మాంత్రికులూ, తాంత్రికులూ, ఆట కులూ, అఘోరీలూ కాక గండభేరుండాలూ, పొలాలు దున్నే సింహాలూ, రథం నడిపే ఏనుగులూ మనకి కనిపిస్తాయి. వై ధ్యభరితమైన పాత్రలతోపాటు, అడుగడుగునా ఉత్కంఠ కలిగించే సన్నివేశాలు, అనూహ్యమైన మలుపులూ ఉంటాయి.

చిన్నపిల్లలకోసం సాహసం, మంత్రతంత్రాలు, అద్భుతమైన సంఘటనలతో కథలు రాయాలనే ఆలోచన ఆయనలో కలిగించిన : కథాసరిత్సాగరం, పంచతంత్రం, దశకుమార చరిత్ర, పాండురంగమాహాత్మ్యం కావ్యంలోని నిగమశర్మ కథలాంటి కొన్ని.

'పాతాళదుర్గం'లో ఒక రాక్షసుడు రాకుమార్తెను అపహరిస్తే, ఆమెను రక్షించడానికి ఒక మాంత్రికుడు మరో రాక్షసుని సహాయం తీసుకుంటూ, "డు రావణుడి పాలిటి భీషణుడివంటివాడు. వంశద్రోహులెకాలంలోనూ ఉంటూంటారు" అంటాడు. ఏ కథనైనా మన పురాణగాథలు, ఇతిహాసాలలోని షయాలతో కలిపి, అన్నీ మన భారతీయసంస్కృతికి చెందినవవనిపించేలా చేస్తారు. రాక్షసులని మనుషులు జయించడమూ, సామాన్యులలో అసాధారణ శక్తులుండడమూ- వగైరాలన్నీ అభూతకల్పనలే అయినా- అ పిల్లలని ఉత్తేజపరుస్తాయి. లోభం, దురాశ, అసూయ, అధికార అహం, అధర్మం, ద్రోహం, కుట్ర, కృతఘ్నత శిక్షించబడటం, పిల్లలకి తృప్తినిస్తుంది.

ధైర్యసాహసాలు, సద్బుద్ధి, స్నేహపాత్రత, త్యాగం, ఔదార్యం, కార్యదీక్ష- లాంటి మేలిక భావాలు బాలలలో నాటి వారికి నైతిక బలాన్ని కలిగిస్తాయి. అనూహ్యమైన మానవాతీత సంఘటనలు, మంత్రతంత్రాలు- పిల్లల కల్పనాశక్తికి పదును పెడతాయి.

ఈ కథలలో మానవాతీతమైన సంఘటనలున్నా వాటిలో అసహజమనస్తత్వం మనకు ఎక్కడా కనిపించదు. నిజానికి దాసరి సుబ్రహ్మణ్యం రసపోషణకోసమే ఈ అసంభవాలను వాడుతారు. ఎందుకంటే రసోవృత్తి సహజమనస్తత్వాన్ని పురస్కరించుకునే సాధ్యమౌతుంది కనుక. 'భల్లూక మాంత్రికుడు' కథలో- మాంత్రికుడు తలారిని భల్లూకంగా మార్చినా, వాడి ఆలోచనలు సహజంగానే ఉంటాయి. మనిషిగా పుట్టి, మనిషిగా జీ ంచిన తను అరణ్యాలుపట్టి ఏ తేనెపట్టో

తింటూ జీ ంచటంకన్నా నీచం మరొకటున్నదా అని అనుకుంటాడు. "మరి నా దినభత్యం? దారులు కొట్టుతూ బతికేంత నీచుణ్ణి కాదుకదా!" అంటాడు తలారి. స్వతహాగా హాస్యప్రియులైన దాసరి ఇలాంటి పాత్రలని ప్రవేశ పెడుతూంటారు.

జీవన్మరణ సమస్యతో ఒకప్రక్క అందరూ సతమతమౌతుంటే, "మరి నా పదో పెళ్ళాం సంగతి ఏంచేస్తారు?" అని గడియగడియకూ వారికి గుర్తు చేస్తూ తన మౌఢ్యం చూపించే పులిందుడనే ఆట కుడిలాంటి పాత్రలను సృష్టిస్తూంటారు.

ప్రకృతి వర్ణనలూ, సౌందర్య వర్ణనలూ లేకుండా వర్ణనలో వ్యర్థపదార్థాలు లేకుండా 'కీకారణ్యం', 'చిమ్మచీకటి', 'మహాకాయుడు' లాంటి మాటల్తో ఊహకు తా చ్చేటట్లు రాయడంలో రికి రే సాటి. చిన్నపిల్లలకు అర్థమయ్యేలా తేలిగ్గా ఉంటుంది. ఒక చిన్న పేరాలో స్తృతమైన దృశ్యాన్ని కళ్ళముందుంచగలరు దాసరి: 'ఆ కొండ ఎద పెద్ద వృక్షాలు, పొదలు కిక్కిరిసి ఉన్న . ఎదురుగా ఒక చిన్న జలపాతం ఉంది. అతడు దాహం తీర్చుకునేందుకు పోగానే నీటిధార కట్టుబడిపోయింది. నిలువెత్తు ద్వారం కనిపించింది. అదొక గుహ. లోపల అగ్నిజ్వాలలు లేస్తున్న '.

దాసరి వర్ణనలకు దీటుగా, ఆయన పదచిత్రాల శిల్పాన్ని స్వర్గీయ 'చిత్రా' సృష్టించేవారు. ఈ రంగుల బొమ్మల సీరియల్సు కేవలం తెలుగువారికే పరి ఁతమైన కావు. అని భారతీయ భాషలలోకి అనువదింపబడే . మనదేశంలోని అన్ని ప్రాంతాల ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే . అన్ని వయసులవాళ్ళూ చది ఆనందించేలా రూపొందించబడే .

దాసరి సుబ్రహ్మణ్యంగారి రంగుల బొమ్మల సీరియల్సుని చిన్నతనంనుంచీ చదువుతూ ఎన్నో తరాలవాళ్ళు పెద్దవాళ్ళయ్యారు. వాటి ప్రభావం వాళ్ళ మనసుల ఎద ఈనాటికీ ఉంది. రి రచనలని 'చందమామ'లో పునర్ముద్రిస్తూ, నేటితరం పాఠకులకి అ తిరిగి చదివే అవకాశాన్ని కల్పిస్తున్న 'చందమామ' యాజమాన్యం వారికి కూడా మనం కృతజ్ఞులుగా ఉండాలి. ఒంటరిగా ఉండడానికిష్టపడే మనస్తత్వం ఉండడంవ లన తన రచనలద్వారా బాలలకి ఎంతో అభిమానపాత్రుడైనా దాసరి సుబ్రహ్మణ్యంగారికి బాల సాహిత్యరంగంలో రావలసినంత గుర్తింపు రాలేదు.